ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

Regd. No. H/SD-6.

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాజువల్	249 సెం. మీ. వరకు సెం. మీ. కి	4.40
కంట్రాక్టు	250 సెం. మీ. 12 నెలలకు	3.80
కంపెనీ డెండర్లు, కోర్టు నోటీసులు		5.50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ.		4.40
ప్యానల్స్, క్యాజువల్		22.00
కంట్రాక్టు 120 ప్యానల్స్ 13 నెలలు		27.50

(సర్‌చార్జి 20% అదనం)
వివరాలకు: అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్

ఆద్భుత కాంతితో ప్రకాశించే
1. అమెరికన్ ఆర్టు డైమండ్స్
2. స్విస్ కల్చర్ వజ్రములు
ఫోను: 77487.
సికింద్రాబాద్ బజార్

సంపుటి : 14 సంచిక 211 • సికిందరాబాద్ 9—5—1974 గురువారం • 4 పేజీలు : 14 పైసలు

బొంబాయిమరికొన్ని కేంద్రాలలో పూర్తిగా, ఇతరత్రా పాక్షికంగా రైల్వేసమ్మె

సమ్మె నామమాత్రమని ప్రభుత్వం. సంపూర్ణమని పనివారి నాయకుల విరుద్ధ ప్రకటన

పలువురు కార్మికులబర్తరఫ్ : తలపెట్టినట్రైయిన్లు నడుపుతున్నట్టు అధికారుల వివరణ

దేశవ్యాప్తంగా రైల్వే సిబ్బంది సమ్మె తొలిరోజైన బుధవారంనాడు బొంబాయి, ఢిల్లీ, మధురై, కేరళ, అస్సాం ప్రాంతాలలో ట్రెయిన్ సర్వీసులు పూర్తిగా స్తంభించగా మిగిలిన చోట్ల సమ్మె పాక్షికంగా జరిగినట్టు వార్తలందినవి.

దేశ ప్రజా జీవనంపై సమ్మె ప్రభావం "నామ మాత్రమేననీ" దేశం మొత్తం మీద రైల్వే స్టేషన్లు వర్క్‌షాపులలో సమ్మె పిలుపును పాటించిన వారు బహుకొద్ది మందేనని అధికార వర్గాలవారు, సమ్మె "సంపూర్ణంగా" జరిగినట్లు రైల్వే సిబ్బంది పోరాట జాతీయ సమన్వయ కమిటీ వర్గాల వారు పరస్పర విరుద్ధ ప్రకటనలు చేశారు.

తాము అనుకొన్నదానికన్నా సమ్మె పరిస్థితి "బాలామెరుగుగా" ఉన్నదని రైల్వే బోర్డు అధ్యక్షుడు శ్రీ ఎమ్ ఎన్ బెరి నేటి సాయంత్రం విలేకరులకు చెప్పారు సిబ్బందిలో 8 శాతం మాత్రమే ఉద్యమంగైర్హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు.

సాయంత్రమయ్యేసరికి మరి పలువురు పనివారు డ్యూటీకి హాజరైనారని కూడా ఆయన పేర్కొన్నారు.

పరిస్థితి సంతృప్తికరమని అధికారవర్గాల ప్రకటన

జమ్మూ, చండీగఢ్, లక్నో, భువనేశ్వర్, భోపాల్, బెంగుళూరు, హైదరాబాద్, విజయవాడ, మరి పెక్కు ప్రాంతాలనుండి అందిన సమాచారం శ్రీ బెరి ప్రకటనకే దక్కుతరగనున్నాయనీ, ఈ కేంద్రాలన్నిటి పరిస్థితి "హర్షదాయకంగా" "సంతృప్తికరంగా, "అత్యంత సంతృప్తికరంగా" ఉన్నదని ఆయా కేంద్రాలనుండి అధికారులు జారీచేసిన ప్రకటనలు పేర్కొంటున్నవి.

వర్తమాన సంవత్సరమంతటికీ రికార్డు చెప్పుకోతగిన 80 వేల టన్నుల బొగ్గును ఉక్కు కర్మాగారాలకు బుధవారం నాడు రైల్వేలు తరలించినవని రైల్వేబోర్డు చెబుతున్నది.

బొంబాయి-ఢిల్లీ మార్గంలో 8 గుడ్స్ ట్రెయిన్లు, బొంబాయినుండి ఆహార ధాన్యాలు, పెట్రోలియం పదార్థాలతో 7 గుడ్స్ ట్రెయిను బయలుదేరాయట

రైల్వేశాఖ పతిష్ఠాకరమైనదిగా భావించే 16 మెయిల్ ఎక్స్‌ప్రెస్ ట్రెయిను సమ్మె మొదటిరోజైన బుధవారంనాడు నడిచాయి అందులో ఫ్రాంటియర్ మెయిల్, పంజాబ్ మెయిల్, కొచ్చిన్ మెయిల్, జీటీ ఎక్స్‌ప్రెస్, శ్రీ నగర్ ఎక్స్‌ప్రెస్, ఢిల్లీ-సూపర్ జనత, గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లవంటివి ఉన్నాయి.

మంత్రిమిశ్రా ప్రకటనలు

గురువారంనాడు డ్యూటీకి హాజరుకాక పోతే సస్పెన్షన్, ఆ పిమ్మట "తీవ్రచర్య"లకు గురికావలసి రాగలదని రైల్వే పనివారికి అల్టిమేటమ్ (తుది హెచ్చరిక) ఇచ్చిన రైల్వేమంత్రి శ్రీ మిశ్రా ఒక ప్రకటన చేశారు.

ఆ పరిస్థితంగాఉండవలసిందనీ, విధ్వంసక చర్యలు, ట్రెయిన్ సర్వీసుల విచ్ఛిత్తి యత్నాలను సమ్మె చేయవలసిందనీ రైల్వే శాఖ దయాదాక్షిణ్యాన్ని అదేశిస్తూ శ్రీ మిశ్రా మరో ప్రకటన చేశారు.

బెంగాల్ సిబ్బందిపైఉక్కుపాదం, విధ్వంస చర్యలు

కలకత్తాలో డ్యూటీకి విశ్వదలచిన పనివారిపై ఉక్కుపాదం మోపడం, విధ్వంసక చర్యలు, ట్రెయిన్ సర్వీసుల విచ్ఛిత్తి యత్నాలు అందినదని అధికార ప్రతినిధి

(మిగతా 2వ పేజీలో)

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఉపనాయకునిగా వి. బి. రాజు ఎన్నిక

న్యూఢిల్లీ మే 8 (పి.టి.ఐ)

రాజ్యసభనుండి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఉపనాయకునిగా శ్రీ వి. బి. రాజు కార్యదర్శిగా శ్రీ ఎన్. కె. భట్ పోటీలేకుండా ఎన్నికైనారు.

లోక్‌సభనుండి ఉపనాయకుని పదవికి శ్రీ ఎ. పి. శర్మ, శ్రీ బాలేశాయ్ అబ్దుల్ కాదర్ మధ్య ముఖాముఖి పోటీ జరుగుతున్నది. మరి మరుగు అభ్యర్థులు పోటీలో నుండి విరమించుకున్నారు.

లోక్‌సభనుండి రెండు కార్యదర్శి పదవులకు ఐదుగురు అభ్యర్థులు శ్రీమతి శీలా కౌల్, శ్రీ బి. కె. దాస్‌బొదలి, శ్రీ రామ్ ధన్, శ్రీ పి. ఎం. సయీద్, శ్రీ పార్థసారథి పోటీపడుతున్నారు కోశాధికారి పదవికి శ్రీ సుహృదర్‌సింగ్‌గిల్ శ్రీ నంద్ బక్షి సింగ్ పోటీ చేస్తున్నారు

నేటి మధ్యాహ్నం లోగ డ్యూటీలో చేరకపోతే సస్పెన్షన్, తీవ్ర చర్యలు

రైల్వే పనివారికి మంత్రి మిశ్రా అల్టిమేటమ్ "జైల్లోనే చర్చలకైనా సిద్ధమేనని" సిబ్బందినాయకుడు జార్జి ఫెర్నాండెజ్ ప్రతిపాదన

న్యూఢిల్లీ మే 8 (పి టి ఐ)

సమ్మెచేసిన రైల్వే పనివారు రేపు మధ్యాహ్నం లోగా తిరిగి డ్యూటీలో చేరకపోతే వారిని సస్పెండ్‌చేసి ఆ పిమ్మట తీవ్ర చర్యలు గైకొనగలమని రైల్వేల శాఖ మంత్రి శ్రీ మిశ్రా పనివారికి నేడు అల్టిమేటమ్ ఇచ్చారు.

ఈ విధంగా తొంగిందిన పనివారి స్థానాలను ప్రభుత్వ విధేయులకు ప్రమోషన్లు ఇవ్వడం ద్వారా కొత్తవారిని నేరుగా నియమించడం ద్వారా భర్తీ జేయగలమనికూడా ఆయన స్పష్టం చేశారు.

నిర్భయంగా తమవిధులు నిర్వహిస్తున్న రైల్వే పనివారి అత్యున్నత కర్తవ్య పరాయణత్వాన్ని ఆయన పశంసించారు.

దాదాపది నిర్వహణా దీక్షవల్లనే, ఏవో కొన్ని చోట మినహా దేశమంతటా ట్రెయిన్లు నడపడం సాధ్యపడినదని ఆయన అన్నారు.

సమ్మె ప్రజలకు వ్యతిరేకం, కార్మిక వర్గానికి వ్యతిరేకం అని వర్ణిస్తూ దేశ ప్రజలకు అపకారం కలిగినందుకు ఆయన తన విచారాన్ని వ్యక్త పరచారు.

జైల్లోనే చర్చలకైనా ఫెర్నాండెజ్ సంసిద్ధత

"మమ్మల్ను విడుదల చేయడానికి మీకు అభ్యంతరంఉంటే" జైల్లోనే చర్చలు ప్రారంభించవలసిందని రైల్వే మంత్రి శ్రీ మిశ్రాకు రైల్వే సిబ్బంది పోరాట జాతీయ సమన్వయ కమిటీ కన్వీనర్ శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ప్రతిపాదించారు

శ్రీ మిశ్రాకు నిన్న ఫెర్నాండెజ్ వ్రాసిన రెండు లేఖల ప్రతులను ఇతర భారత రైల్వే సిబ్బందిసమాఖ్య వేరు పత్రికలకు జారీచేసింది.

చర్చలు తిరిగి ప్రారంభించి, పరిష్కారాన్ని కుదుర్చుకోవాలని నిజంగానే మీరు భావిస్తుంటే, అరెస్టు చేసినవారిని విడుదల చేసి చర్చలు జరపడమే సత్యమైన మార్గం అని ఆయన ఆ లేఖల్లో తెలిపారు.

సమ్మె నిర్వహణ విషయంలో అన్ని నిర్ణయాలను గైకొన్న కార్యాచరణ సమితి సభ్యులు 18 మందిలో 10 మంది జైలు వెలుపలనే ఉండగా, తనను నిర్బంధగైకొనవలసిందని అడగడంలో అర్థంలేదని శ్రీ ఫెర్నాండెజ్ వివరించారు.

వేతనాల విషయంలో పనివారికోర్కెను ముందు సూత్ర పాయంగా అంగీకరిస్తే వివరాలు ఆపిమ్మట దర్శించుకోవచ్చునని మొదటిలేఖలో ఆయన వివరించారు.

పంజాబ్ విద్యుచ్ఛక్తి సిబ్బంది సమ్మె విరమణ

చండీగఢ్ మే 8 (పి టి ఐ)

పంజాబ్ విద్యుచ్ఛక్తి బోర్డు సిబ్బంది గత 22 రోజులుగా జరుగుతున్న సమ్మెను పి. సి. సి అధ్యక్షుని విజ్ఞప్తిపై విన్నవించారు.

భోపాల్ బస్సుడిపోలో అగ్నిప్రమాదం

భోపాల్ మే 8 (పి.టి.ఐ)

నగర పొలిమేరలలోని బస్సుడిపో, డివిజన్ వర్క్‌షాపు భవనాలకు నేడుసిమ్మ అంటుకోగా ఆ భవనాలలో కొంతభాగం దగ్ధమైనది. వర్క్‌షాపు, స్టోర్సులు పెద్ద కూడాదగ్ధమైనాయి.

మధ్య పదేశ్ రోడు రవాణాసంస్థ కార్మికులు ప్రస్తుతం సమ్మెలో ఉన్నారు

ఐదుగంటలసేపు తీవ్రంగా యత్నించిన అనంతరం అగ్నిమాపకదళంవారు ఆ మంటలను ఆర్పగలిగారు.

డిపోలోఉన్న 90 బస్సులను బయటకు తీసుకురావడంలో విధేయులైన కార్మికులతోపాటు, స్థానిక ప్రజలు కూడా తోడ్పడ్డారు.

దక్షిణ మధ్య రైల్వే:

సమ్మె లేనేలేదని అధికారులు, అద్భుతమని నాయకుల ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మే 8

నేడు ఉదయం దక్షిణమధ్యరైల్వే నాలుగు డివిజన్లలోను పనివారు సమ్మెలో పాల్గొంటున్నప్పటికీ అధికారులు ట్రెయిను నడుపుతూనే ఉండాలి అన్న తమ సంకల్పాన్ని కొంతవరకు నెరవేర్చుకొన్నారు.

సమ్మెలో పాల్గొనవలసిందని పనివారిని ఒత్తిడి చేశారనీ, రెచ్చగొట్టారనే ఆరోపణంపై 12 మంది రైల్వే ఉద్యోగులను రైల్వే అధికారులు బర్తరఫ్ చేశారు. నేటి సాయంత్రంవరకు అవాంఛనీయ సంఘటనేదీ సంభవించలేదు.

ఎంతమేరకు సమ్మె జరిగినదనే విషయంలో రైల్వే అధికారులు, సిబ్బంది నాయకులు పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేసినప్పటికీ రిల్వేపైన, సాధారణ ప్రజాజీవితంపై సమ్మె ప్రభావం ఉన్నదనే విషయం స్పష్టం.

"మేము నడపదలచుకొన్న ట్రెయిన్లన్నిటిని" నడపామని రైల్వే అధికారులు ప్రకటించగా సమ్మెపిలుపును సిబ్బంది బ్రహ్మాండంగా అందుకొన్నారని యూనియన్ నాయకులు తెలుపుతున్నారు

బొంబాయి: ఢిల్లీ వాల్టేర్, విజయవాడ నుండి రావలసిన ట్రెయిన్లు సికిందరాబాద్‌కు నేడు కాలంలో చేరుకొన్నాయి. కొన్ని ట్రెయిను సయిద్ పోలీసు కాపలాతో ఇక్కడినుండి బయలు దేరాయి. నగరంలోని సబర్బన్ ట్రెయిన్లు విరివిగా నడిచాయి.

ప్రయాణీకులకన్నా ఎక్కువ సంఖ్య పోలీసు బలగం

విజయవాడ పాసింజర్ ట్రెయిన్ ఉదయం 9—45కు, గోల్కొండ పెక్స్ పేస్ 8—45 గంటలకు, బొంబాయి ఎక్స్‌ప్రెస్ 8—20 గంటలకు బయలుదేరాయి. అయితే ఆ ట్రెయిన్లలో బహుకొద్దిమంది ప్రయాణీకులు మాత్రమే ఉన్నారు. పోలీసులు ట్రెయిన్లలో, ప్లాట్‌ఫారంమీద పెద్ద సంఖ్యలో ఉన్నారు. మామూలుగా ట్రెయిన్ బయలుదేరే సమయాలో ప్లాట్‌ఫారంమీద ఉండే సందడి లేనేలేదు.

మొత్తం వాల్టేరు డివిజన్లలోను సగటు హాజరీతీసన్న తక్కువ సంఖ్యలో సిబ్బంది నేడు పనికి హాజరైనారని రైల్వే అధికారులు తెలిపారు.

సికిందరాబాద్ డివిజన్‌లో 98 శాతం హుబ్లి డివిజన్‌లో 94 శాతం, షోలాపూర్ 92 శాతం, విజయవాడ డివిజన్‌లో 75 శాతం సిబ్బంది పనికి హాజరైనట్లు అధికారు ప్రకటన చేస్తున్నది.

రైల్వే నిలయంలోని కార్యాలయాలు లాలాగుడా కార్యాగారాలలో పనికి హాజరైన సిబ్బంది స్వల్పమేనని అధికారులు

(మిగతా 2వ పేజీలో)

సమ్మెపై చర్చకు నిరాకరించడం, పార్లమెంట్ లోప్రతిపక్షాలవాకౌట్

న్యూఢిల్లీ మే 8 (పి టి ఐ)

రైల్వే సమ్మె పరిస్థితిపై చర్చ జరపడానికి అవకాశమివ్వనందుకు నిరసనగా పార్లమెంటు ఉభయ సభలలో నేడు గందరగోళం జరిగి తిరవకు ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు

లోక్‌సభలో వాయిదా తీర్మానం ద్వారా ఈ అంశంపై చర్చ లేవదీయడానికి విపక్ష సభ్యులు ప్రయత్నించారు. ప్రతిపక్ష పార్టీల వారు 66 నిమిషాలపాటు పయత్నం చేశారు.

ఈ అంశంపై కొన్ని రోజుల క్రితమే

(మిగతా 2వ పేజీలో

మరి 9 మంది బీహార్ శాసనసభ్యులరాజీనామా

పాట్నా, మే 8 (పి టి ఐ)

బీహార్ విధాన సభ జనతంత్ర లోక్‌సేవక్ పార్టీ నాయకుడు శ్రీ బిజయ్ కుమార్ మిశ్రానాయకత్వాన తొమ్మిదిమంది సభ్యులు తమ సభ్యత్వానికి రాజీనామా లేఖలను స్పీకర్ శ్రీ హరినాథ్ మిశ్రాకు సమర్పించారు.

వారి రాజీనామాలు సక్రమంగాఉన్నాయనీ స్పీకర్ ఆమోదించారు ఎన్నికల కమిషన్‌కు తెలియపరచ వలసిందిగా ఆయన కార్యదర్శిని కోరారు.

నిన్న తమ పార్టీకి చెందిన 18 మంది సభ్యులు రాజీనామాలను శ్రీ మిశ్రాకు సమర్పించారు.

ఆయా సభ్యులు తమ స్వదస్తూరితో వ్రాసి స్వయంగా సమర్పించిన రాజీనామా లేఖలను మాత్రమే ఆమోదించ వలసిందని స్పీకర్ తెలిపారు.

అదుగురు ఎస్. ఎస్. పి. సభ్యులు తమ రాజీనామాలను నిన్న స్పీకర్‌కు సమర్పించారు

బీహార్ విధానసభలో జనసంఘసభ్యుల మొత్తం 34 మంది ఉన్నారు.

బ్రిజ్‌రాజ్ సింగ్‌కు లోక్‌సభ జోహార్లు

న్యూఢిల్లీ, మే 8 (పి టి ఐ)

ఇటీవల మృతిచెందిన సోషలిస్టుపార్టీ నాయకుడు బ్రిజ్‌రాజ్‌సింగ్‌కు, చి తరంజన్‌దాస్ సతి జనశాంతిలేనికి లోక్‌సభ నేడు శ్రద్ధాంజలి ఘటించింది.

అరబ్ శిఖరాగ్ర సభకై సిరియా అభ్యర్థన

డెమాస్కస్, మే 8 (రాయిటర్)

పశ్చిమాసియా పరిస్థితి చర్చించే నిమిత్తం వీలైనంత త్వరగా అరబ్‌రాజ్యాల శిఖరాగ్ర సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సిరియా నేడు కోరినది.

వివిధ అరబ్‌దేశాల ప్రభుత్వాలను సంప్రదించి అరబ్‌లీగ్ కార్యాలయం ఈ సమావేశానికి తేదీ నిర్ణయిస్తుందని సిరియా అధికార ప్రతినిధి వివరించారు.

అన్ని అరబ్‌దేశాలరాజులు, అధ్యక్షులు తప్పకుండా హాజరవాలని కోరగలమని ఆయన అన్నారు.

అన్నిరూట్లలో అదనపు బస్సులు నడుపడానికి కార్పొరేషన్ ఆదేశాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మే 8

రైల్వే ఉద్యోగుల సమ్మెవల్ల చిక్కుపడిపోయే ప్రయాణీకులను తరిగమ్యస్థానాలకు చేర్చడానికై గరిష్ఠ స్థాయిలో సౌకర్యాలు తలపించ వలసివచ్చిన సేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ అధికారులు తమ సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు.

అన్నిరూట్లలో అదనపు బస్సులు నడుపడానికి కార్పొరేషన్ ఆదేశాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మే 8

రైల్వే ఉద్యోగుల సమ్మెవల్ల చిక్కుపడిపోయే ప్రయాణీకులను తరిగమ్యస్థానాలకు చేర్చడానికై గరిష్ఠ స్థాయిలో సౌకర్యాలు తలపించ వలసివచ్చిన సేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ అధికారులు తమ సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు.

రాజీనామాకై శాసన సభ్యులపై ఒత్తిడి నిరోధానికి బిల్లు

లోక్‌సభ ఆమోదం: ప్రతిపక్షాలు వాకౌట్

న్యూఢిల్లీ, మే 8 (పి.టి.ఐ)

శాసన సభ్యులను ఒత్తిడిచేసి రాజీనామా చేయించడాన్ని నిరోధించడానికి విలుగా నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ (39వ) బిల్లును సభ ఆమోదించింది ఈ సందర్భంలో ప్రతిపక్షాల సభ్యులందరూ సభ నుండి వాకౌట్ చేశారు.

బిల్లుకు అనుకూలంగా 308 వోట్లురాగా వ్యతిరేకంగా ఒక్క వోటు మాత్రమే వచ్చింది.

ఏ శాసనసభ్యుని రాజీనామాయైనా నిజమైనదీ, స్వయం ప్రేరణతో సమర్పించినదీ కాదని సభాధ్యక్షునికిగాని స్పీకరుకుగాని నమ్మకంకలిగిన పక్షంలో ఆ రాజీనామాను ఆమోదించకుండా ఉండడానికి ఈ సవరణ బిల్లు అవకాశం కల్పిస్తున్నది.

ఈ రోజే ఈ బిలును ఆమోదింప జేయాలి

(మిగతా 2వ పేజీలో)

కేంద్ర విశ్వవిద్యాలయం బిల్లు పార్లమెంట్ వచ్చే సమావేశంలో ప్రతిపాదన

(ఆంధ్రభూమి విలేకరి)
న్యూఢిల్లీ, మే 8

హైదరాబాద్ నగరంలో కేంద్ర విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సంబంధించిన బిలును కేంద్ర మంత్రివర్గంపరిశీలిస్తున్నది. పార్లమెంట్ వచ్చే సమావేశాలలో యీ బిల్లును ప్రవేశ పెడతారు.

అరుదూరాల పథకం అమలుకు అవసరమైన రాజ్యాంగ సవరణను వివిధ రాష్ట్రాల శాసనసభలు ప్రదర్శించడంలో జాప్యం జరిగినదని ఇక ఇప్పుడు యీ లాంఛనాలు పూర్తయ్యాయి కాబట్టి కేంద్ర ప్రభుత్వం బిల్లు పరిశీలనకు స్వీకరించడం సాధ్యమైనదని అభిజ్ఞవర్గాలద్వారా తెలియ వచ్చినది.

హైదరాబాద్‌లో ఏర్పాటు చేయతలచే కేంద్ర విశ్వవిద్యాలయం జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం మాదిరిగానే ఉంటుందని ఇతర రాష్ట్రాల విద్యార్థులు విదేశాల విద్యార్థులుకూడా యీ యూనివర్సిటీలో చేరవచ్చునని తెలుస్తున్నది.

స్పెషల్ ఆఫీసర్ నియామకానికై విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు చేసిన విజ్ఞాపనను కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు అంగీకరించవచ్చు. శ్రీ కృష్ణారావు నేడు కేంద్ర విద్యామంత్రి శ్రీ నూరుల్‌హసన్‌ను కలుసుకున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు రాష్ట్ర విధానసభకు ఎన్నికలకుకాంగ్రెస్ పార్టి అభ్యర్థుల జాబితానుగూర్చి పార్టి అధిష్ఠానవర్గంతో చర్చించడానికై నేడిక్కడికి వచ్చారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని నేటి మధ్యాహ్నం కలుసుకున్నారు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శంకర్‌రావ్ శర్మ ఇతర కేంద్రనాయకులతో కూడా ఆయన చర్చలు జరిపారు.

టూత్‌పేస్ట్ ధర పెరుగుతుంది..

PASTE
ఫారూకీ పండ్లపొడి
మీ డబ్బును లేదా చేస్తుంది,
మీ దంతాలను కాపాడుతుంది

పళ్ళను చాలాకాలం వరకు దృఢంగా బలపరుస్తుంది
తయారు చేయువారు
కార్ఖానా జిందా తిలిస్మాత్
అంబర్‌పేట్, హైదరాబాద్

ఎప్పుడూ ఫారూకీ పండ్లపొడిని వాడితే మీ పళ్లు తెల్లగానూ, దృఢంగానూ ఉంటాయి. ఫారూకీ పండ్లపొడి వలన మీ చిగుళ్ళు గట్టి పడతాయి దంత వ్యాధులను అరికట్టండి. ఫారూకీ పండ్లపొడి వాడి దివ్యమైన ఆదా చేయండి

KALPA/KZT/TGI/74

పంచాంగం

గురువారం, మే 9

స్వస్తిశ్రీ చాంద్రమాన ఆనంద నామ సంవత్సర వైశాఖకృష్ణదశమి సాయంత్రం గం. 4.48 నిముషాల వరకు తదుపరి ఏకాదశి జ్యేష్ఠ మధ్యాహ్నం గం. 2.55 నిముషాల వరకు తత్పూర్వ మూలనక్షత్రం రాత్రి గం. 11.44 నిముషాల నుండి గం. 1.24 నిముషాల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభప్రదం.

ఉదయము కీడారంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకు, ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీకుశలవిషయకూ శుభము.

మధ్యాహ్న సాయంసమయములు వ్యాపార ఉపన్యాసములకూ, గృహములు భూములు కొనుగోలు చేయుటకూ, అపారంగ సఫలకూ శుభము

వ్యాపార రంగం:- కొంత అంగారముల స్థాయిలు షేర్లు ధర హెచ్చును. మూనెలా మూడు గింజలు, పత్తి, జనపనార యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

గురువారం, 9 మే 1974

పాలసీ కొరత

మొన్న ఢిల్లీలో విలేకరుల గోష్ఠిలోమాట్లాడుతూ కేంద్ర ఆహార మంత్రిత్వశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండేగారు "మిగులు బియ్యంనిల్వలు అపారంగా ఉన్న ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలు విపరీతమయిన కొరత అనుభవిస్తున్న కేరళకు భారీ సహాయం చేయగలవు" అన్నారు:- అంతటితో ఆగలేదు:- ఉభయ రాష్ట్రాలూ తమ మిగులు ధాన్యాన్ని కేరళతో పంచుకోవడానికి కేంద్రం రెండింటిమీదా ఒత్తిడి తెస్తుందన్నారు:- "అపారమైన" మిగులు ధాన్యమా మంత్రి సత్తమా! అసక్తిదాయకంగానే మాట్లాడారుగాని ఇవాళ భారత దేశంలో మిగులుధాన్యాలు అపారంగాడున్న రాష్ట్రం ఒక్కటైనా లేదు:- ఆంధ్రప్రదేశ్‌లో తగుపాటి నిల్వలున్నమాట వాస్తవమే:- అవికూడా నిన్నటితో పోలిస్తే నేడు నయం అన్నంత వరకే:- 1972, 73 సంవత్సరాలలో ఈరాష్ట్రంలో తాండవించిన కరువుకాటకాలు మంత్రిగారు ఇంతలోనే విస్మరించారా? అప్పట్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కరువు బాధితుల సహాయార్థం కోట్లకొలదిరూపాయలు వెచ్చించాయి - ఆనాటి దెబ్బనుండి వ్యవసాయదారులు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు — కరువు తర్వాత కిందటి సంవత్సరమే కాస్త సంతృప్తికరంగా వానలు పడ్డాయి:- మున్ముందు ఎలా ఉంటుందో చెప్పలేము:- అంత మాత్రాన కేరళరాష్ట్రానికి సహాయం చేయకూడదని కాదు:- వీలయినంత భారీ సహాయం విధిగా అందించాలి:- అది విషయాంతరం,- అంతేగాక తమిళనాడూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి కేరళకు దొంగచాటుగా బియ్యాన్ని తరలించే వ్యాపార కార్యక్రమం జయప్రదంగా సాగుతున్నదని షిండేగారు తెలుసుకుంటే మంచిది - దొంగచాటు దేరవేత వ్యాపారంలో బోలెడంత లాభం వస్తున్నది:- నేటినైతిక ప్రమాణాల ప్రకారం దొంగచాటు వ్యాపారం అవినీతికరం కాదు:- దొరికిపోతేనే చిక్కు వస్తుంది:- అలాంటి భయంకూడా అంతగాలేదు:- ప్రభుత్వోద్యోగులు ఇలాంటి విషయాలలో దొంగచాటు వ్యాపారులకు కావలసినంత సహాయము అందిస్తుంటారు:- దీనివల్ల రాష్ట్ర ప్రజలకు చిక్కులు వచ్చినా భరించాలి, తప్పదు:- ఇక్కడ మార్కెట్లలో బియ్యం ధర పెరుగుతుంది:- ప్రజలకు తద్వారా మితభోజనం అలవాటు చేస్తుంది:- అంతకూ ఆంధ్రప్రదేశ్‌లో అపారంగా బియ్యం మిగుళ్లు ఉన్నాయని షిండేగారికి ఎలా తెలుసు? పిట్టజోస్యంద్వారా తెలుసుకున్నారా? ఒక్క కేరళ కేగాక పొరుగున ఉన్న మహారాష్ట్ర, కర్నాటక పాంతాలకుకూడా భారీగా బియ్యం దొంగ రవాణా అవుతున్నవి:- అమేరకు షిండేగారి బరువు బాధ్యతలు తగ్గినట్లే భావించాలి:- ఆయా రాష్ట్రాలను అదుకోవడానికి ఆయన ఎక్కువగా ప్రయత్నించక్కరలేదు:- షిండే, ఫకరుద్దీన్‌అలీ అహమద్ గారలు నిజానికి చక్కనిజోడీ - చాలా కాలం నుండి ఇద్దరూ కలిసి కేంద్ర ఆహార శాఖను నిర్వహిస్తున్నారుగాని ఇంత వరకూ ఆహార సమస్య విషయంలో వాళ్లకు సదియైన అవగాహన రాలేదు:- సమస్య పరిష్కారానికి ఒక్క ఆలోచన కూడా వాళ్లకి స్ఫురించలేదు:-

దక్షిణ రాష్ట్రాల ముఖ్యమంత్రులను త్వరలో సమావేశపరచి దక్షిణ ఆహార మండలం పునరుద్ధరణ విషయంలోచర్చలు జరపదలచినట్టు షిండేగారు ప్రకటించారు:- వచ్చే శరీఫ్‌పంట అనంతరం దక్షిణఆహార "జోన్" పునరుద్ధరిస్తారట:- దాని అవసరం ఎమి వచ్చిందో షిండేగారు వివరించలేదు:- లోగడ ఈ ప్రయోగం చేసిచూశారు:- అది కాస్తా విఫలమైనది:- మళ్లీ అదే పొరపాటుచేయడం దేనికి? కేరళను ఆదుకోవడమే ముఖ్యోద్దేశమయితే వేరే మార్గాలున్నాయి:- ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ముఖ్యమంత్రులను కలుసుకొని ప్రభుత్వ స్థాయిలో బియ్యం క్రయ విక్రయాలుజరిగే అవకాశాలను చర్చించవలసిందిగా కేరళ ముఖ్యమంత్రిని షిండేగారు ఆదేశించారట:- ఇక ప్రభుత్వం మరొక ప్రభుత్వానికి సరుకు విక్రయిస్తే అంతర్-రాష్ట్ర రవాణాను కేంద్రం అనుమతిస్తుందట:- సంతోషం అయితే చిన్న గమనిక:- ఆంధ్రప్రదేశ్‌లో బియ్యం "ప్రొక్యూర్‌మెంటు" ఇటీవలే ముగిసింది:- ప్రభుత్వం పెట్టుకున్న లక్ష్యాలు ఇంచుమించు నెరవేరాయి:- వ్యవసాయదారుల్ని మార్కెట్టునూ అంతటితో కరుణించి వదలేయడం మంచిది కాని కేరళకు సరఫరా పేరిట రెండో తడవ "ప్రొక్యూర్‌మెంటు" ప్రారంభిస్తే రాష్ట్ర ప్రజల అవసరాలకే ముప్పు రావచ్చును:- వచ్చేపంట కాలం తర్వాత మిగులు ధాన్యం ఎంతఉంటుందో ఇవాళ అంచనా వేయడం ఎవరితరమూకాదు - అంతేగాక రాష్ట్ర రైతాంగం సకాలంలో ఎరువులు దొరక్క నానా యాతనలూ పడుతున్నారు:- వ్యవసాయ రంగంలో పెట్టుబడులు తగ్గుతూ వస్తున్నాయి:- వరుసగా రెండు సంవత్సరాలకరువుతరువాత రైతులు ఇప్పుడిప్పుడే కాస్త ఊపిరిపీల్చుకొంటున్నారు. వాళ్లనింకా వేధించడం సబబుకాదు:- కేరళకు ఆహార సరఫరా బాధ్యత సుకేంద్రం వదలించుకోవడానికి, ఆంధ్రలోనూ తమిళనాడులోనూ అపారమయిన ధాన్యం నిల్వలున్నాయని ఏకరువుపెట్టడం అసందర్భం:- ముందుగా శాంతం తనదగరున్న నిల్వలను కేరళకు అందించాలి:- ఆహార కార్పొరేషన్‌వారి దగ్గర తగినంత సరుకుఉందని అయిదుమాసాల వరకూ కేరళకు సరఫరా చేయవచ్చుననీ కేంద్ర ప్రభుత్వమే హామీ ఇచ్చింది:- అర్థాంతరంగా దారిమళ్ళించి సరఫరాబాధ్యతను తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లకు అంటగట్టడానికి ప్రయత్నించడంలో అంతరార్థం ఏమిటి? దొంగచాటు వ్యాపారం ఎలాగూ యథేచ్ఛగా సాగుతున్నది:- ఆ వ్యాపారులకు రాజకీయ పెత్తందార్ల అండదండలున్నాయి - ఈ విషయంలో ప్రభుత్వ పాలసీ ఎమిటి? వ్యవహారాన్ని మరింత అయోమయం చేయడం సులభం:- ప్రజాజీవనకరమైన పాలసీని ఆచరణలో పెట్టలేని ప్రభుత్వాలువిధానాలను గడియ గడియకూ మారుస్తూ పోతే ఆహార రంగం మరింత అస్వవ్యస్తమవుతుంది:- ఒక్కసారి వర్షాలు బాగా పడినంత మాత్రాన పండుగ కానేరదు:- ఆంధ్ర రాష్ట్రంలోనే కొరత ప్రాంతాలు ఎన్నో ఉన్నాయి:- ముందు వాటిని ఆదుకోవాలి:- అపారంగా బియ్యం నిల్వలు ఉన్నాయని కేంద్ర మంత్రిగారే ప్రచారం చేయడం బాధ్యతారాహిత్య మనిపించుకొంటుంది.- మొత్తం భారతదేశమే తిండి కరువు నెదుర్కొంటున్నది:- అయ్యిబాబ్లు ఏంజేస్తున్నారయ్యా అంటే జేసిన తప్పులు దిద్దుకొంటున్నారన్న సామెతకూడా ఇక్కడచర్రించదు:- ఎంతేతంటే చేసిన తప్పులు దిద్దుకోవడానికి శంద్రప్రభుత్వం కొత్త తప్పులు చేస్తున్నది:- తిండి కొరతకంటె దుర్భరమైనది పాలసీ కొరత.

రైల్వే సిబ్బంది సమ్మె ప్రారంభం

(1వ పేజీ తరువాయి)

పిర్యాదు చేశారు. సికింద్రాబాద్‌లో ట్రెయిన్ సర్వీసులకు అంతరాయం కలిగింది.

మార్చిన పద్ధతిలో ట్రెయిన్ సర్వీసుల నిర్వహణ

సమ్మెను దృష్టిలో ఉంచుకొని పెక్కు ట్రెయిన్లను రద్దుచేసి మార్పులతో రూపొందించిన పద్ధతిలో ప్రయాణికుల ట్రెయిన్లను రైల్వేలు నడిపాయి.

అయితే ముఖ్యమైన పెక్కు ట్రెయిన్లు సర్వీసులు యథాప్రకారం నడుస్తున్నవి అహుబాద్ ట్రెయిన్లు కూడా ఎంతో అస్వ్యవస్థగా నడుస్తున్నవి

వాడకం వస్తువుల ధరలు పెరుగుదల

సమ్మె వల్ల ట్రెయిన్ రాకపోకల విధ్వంసాక పెక్కు నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం ప్రారంభమైనది ఇప్పటికీ పెక్కు రకాల వస్తువులు బహిరంగ మార్కెట్ల నుండి అజ్ఞాతం వారానికి పోయాయి.

పలువురు ఉద్యోగులబర్తరఫ్

దేశ వ్యాప్తంగా రైల్వే సిబ్బంది జరిపే నాయకుల అరెస్టుకొనసాగుతూనే ఉన్నాయి ఉత్తర రైల్వేలోని 176 మందిని అరెస్టుచేశారు. ఉత్తర రైల్వేలో 80మంది పని వారిని బర్తరఫ్ చేశారు

వివిధ రైల్వేలలో పలువురిని సమ్మెలో పాల్గొన్నందుకు సమ్మెకు ఇతరులను పురికొల్పినందుకు బర్తరఫ్ చేశారు సాటి ఉద్యోగులపై ఒత్తిడి, దౌర్జన్యం చేసినేరంపై కొందరికి కారాగార శిక్షలు విధించారు.

ట్రెయిన్ రాకపోకలకు ఢిల్లీలో అంతరాయం

ఢిల్లీ నగరంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగినది. దేశ వ్యాప్తంగా నేడు పాల్గొంటున్న సమ్మెలో నగరంలోని 15 వేల మంది రైల్వే సిబ్బందికూడా చేరడంతో వివిధ రైల్వే కార్యాలయాలలో పని స్తంభించిపోయినది

రైలు భవనంలో మినిస్టీరియల్‌సిబ్బంది సమ్మెలో చేరకపోవడంవల్ల పని మామూలుగా జరుగుతున్నది

ఢిల్లీ మెయిన్ స్టేషన్, ఉత్తర రైల్వే పరాన కేంద్రం, డివిజనల్ సూపరింటెండెంట్ కార్యాలయం సిబ్బంది సమ్మె చేస్తున్నది ఢిల్లీకి 15 కి.మీ మిల్లర్‌గంజ్ తుగ్లకాబాద్ మార్షలింగ్ యార్డులో పనిచేస్తున్నారు కాని, ప్రాంతీయ సైనిక దళం సహాయంతో రేపు లోకల్ రైళ్ళు నడుపుతారని తెలుస్తున్నది

సోనావ్రా మిల్లర్, ఫ్రాంటియర్ మెయిల్ నేటి సాయంత్రం లోపాయి సెంట్రల్ సేవకుకు లేదాయి విశ్రామగార్ న్యూఢిల్లీ ఎక్స్‌ప్రెస్ ట్రెయిను నేటిరాత్రి బయలుదేరి వెళ్ళాయి

బొంబాయి డివిజన్‌లో పనిచేస్తున్న మంది ఉద్యోగులు మూకుమ్మడి పనికి హాజరైనారని అయితే పశ్చిమ రైల్వే మొత్తంమీద 55 శాతం మంది ఉద్యోగులు పనికి హాజరైనారని శ్రీ ఎస్ పాటా చెప్పారు

అహ్మదాబాద్, కోటా రైల్వే వర్క్‌షాప్‌లో పని పూర్తిగా స్తంభించిపోయినది

బొంబాయిలో సిబ్బంది హాజరీ "సామూహికమే" అని అయితే మిగిలిన నాలుగు డివిజన్లలోను చాలా భాగమున్నదని పశ్చిమ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ మెహతా చెప్పారు

మధ్య రైల్వేలో ఇప్పటివరకు 80 మంది ఉద్యోగులను బర్తరఫ్ చేశారని 802 మందిని అరెస్టుచేశారని ఆయన చెప్పారు

పశ్చిమ రైల్వేలో 18 మందిని బర్తరఫ్ చేశారు 88 మందికి ఒక నెల జైలుశిక్ష విధించారు

మహారాష్ట్రలో శాంతిభద్రతల పరిస్థితి మామూలుగా నేకొనసాగుతుందని ధ్వంసకాండలు జరిగినట్టు ఫిర్యాదులేవీగాలేవని మహారాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

దక్షిణరైల్వేలో పెక్కు మంది పనికి హాజరైనట్టు ప్రకటన

పెరంబూర్ పోర్టులో తిరుచిరాపల్లి సికింద్రాబాద్ వర్క్‌షాప్‌లలో మినహా మిగిలిన రైల్వే కార్యాలయాలలో నేడు 15 శాతం మంది ఉద్యోగులు మాత్రమే పనికి హాజరయినట్లు అధికారులు ప్రకటించారు అయితే పెరంబూర్ వర్క్‌షాప్‌లో ఎనభైమంది పనికి హాజరైనట్లేనని చెప్పడానికి అధికారులు నిరాకరించారు.

ఇండస్ట్రియల్ కోచ్ ఫ్యాక్టరీలో సమ్మె పూర్తిగా జరిగినది.

రైల్వే పరాన కేంద్రంలోను మద్రాస్ డివిజనల్ కేంద్రంలోను దాదాపు అందరూ పనికి హాజరైనారు. ఈకార్యాలయాల పద్దసి ఆర్ పి. దళాల కాపలా ఏర్పాటుచేశారు

అయితే ఎంతకోటా - అనేదానిమీద సమ్మెలో 70 శాతం మంది సమ్మె చేస్తున్నారు టికూర్ సెక్షన్‌లోకూడా సమ్మె పూర్తిగా జరిగినది

మద్రాస్‌లో సామూహికంగా లోకల్ ఎంక్వైరీ చేయును నడిపారు

తిరుచినాపల్లిలో శాంతి వరకు 981 మందిని రైల్వే సమ్మె సందర్భంగా అరెస్టు చేశారు.

నాయకుల ప్రకటన

జాతీయ సమన్వయ సంఘం దక్షిణ మండలం కన్వీనర్ శ్రీ ఎం. రామచంద్రన్ ఒక ప్రకటనచేస్తూ మామూలు గోయార్డులో పని స్తంభించిపోయినదని చెప్పారు లోకోషెడులలో అధికారులు పనిచేయడం ఆపివేయడం వలన పని లేదని ఆయన అన్నారు.

దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ ప్రకటనను ఆయన సవాలుచేశారు. తిరుచిరాపల్లి మదురై ఉలవకోట డివిజన్లలో సమ్మె "సంపూర్ణం"గా జరిగినదని శ్రీ కె ఎ. సంబియార్ చెప్పారు

దక్షిణ రైల్వేలో నేడు 48 మందిని బర్తరఫ్ చేశారు

తూర్పు ఆగ్నేయ రైల్వేలు

తూర్పు ఆగ్నేయ రైల్వేలలో సిబ్బంది సమ్మె ప్రభావం అతి స్వల్పంగా ఉన్నది.

దూర ప్రాంతపు ఎక్స్‌ప్రెస్ ట్రెయిను లోకల్ రైళ్ళు మామూలుగా నడుస్తున్నాయని రెండు రైల్వేల ప్రతినిధులు చెప్పారు.

ఆగ్నేయ రైల్వేలో ఎనిమిది దూర ప్రాంతపు ట్రెయిను హౌరాస్టేషన్ తిరుగుతూ తిరుగు ప్రయాణం చేస్తున్నాయి. హౌరా పూరీ, హౌరా - మద్రాస్ మెయిల్ ట్రెయిన్లు మామూలుగా నడుస్తున్నాయి.

తూర్పు రైల్వేలో 50 ట్రెయిన్లు నడుస్తున్నాయి. పిరిలాఎక్స్ ప్రెస్ ఢిల్లీ-హౌరా జనతాఎక్స్‌ప్రెస్ మామూలుగా నడుస్తున్నాయని అధికార ప్రతినిధి చెప్పారు.

సియాల్‌దాసెక్షన్‌లో ఎప్పటికీ తొలగించడం, హింసకాండ వలితంగా పశ్చిమ రైల్వే రాకపోకలకు కొంత అంతరాయం కలిగినది.

తూర్పు సరిహద్దు రైల్వేలో ఐదు మెయిల్ ఎక్స్‌ప్రెస్ ట్రెయిను నడుస్తున్నాయి సిబ్బంది హాజరు కాలా నిరాశజనకంగా ఉన్నదని, రెండు గూడ్సు ట్రెయిను మాత్రం నడవడానికి యత్నాలు జరుగుతున్నాయని అధికార ప్రతినిధి చెప్పారు. నోటీసు ఇవ్వకుండా లోకోరన్నింగ్‌సిబ్బంది సమ్మెలో పాల్గొన్నట్టు ఆయన చెప్పారు.

బీహార్‌లో రైల్వేసిబ్బంది సమ్మె ప్రభావం బాగా కనపడుతున్నది. హౌరా - అమృతసర్ మెయిల్ మినహా మిగిలిన ట్రెయిను నడవడంలేదు.

మధ్య ప్రదేశ్, పంజాబ్ హరియానా ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో సమ్మె ప్రభావం అంతగా కనపడడంలేదు.

దక్షిణమధ్యరైల్వేలో సమ్మె పరిస్థితి

(1వ పేజీ తరువాయి)

ఒప్పుకొన్నారు

రైల్వే సిలయంలో 80 శాతం సిబ్బంది ఉదయం హాజరైనారు మధ్యాహ్నానికి 85 శాతానికి పెరిగినది అధికారులు తలిపారు లాలాగూడా వర్క్‌షాప్‌లోని 870 మంది పనివారిలో 800 మంది మాత్రమే డ్యూటీకి హాజరైనారు

ఆహార దాన్యాలు, పెట్రోలు, ఎరువులనుండి అత్యవసర వస్తువుల రవాణాకు గూడ్స్ ట్రెయిన్ సర్వీసులు నడుపుతున్నామని కూడా అధికారులు పేర్కొంటున్నారు

విజయవాడలోని రైల్వే గూడ్స్ షెడ్ సమ్మెలో పాల్గొనడం లేదని దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు తెలిపారు

తోటి సిబ్బందికూడా చేరినట్ట ట్రెయిను నడిపే సిబ్బంది పూర్తిగా పనిచేసూ ట్రెయిన్ సర్వీసులు నిర్వహణలో అధికారులకు తోడ్పడుతున్నారు

సమ్మెలో ఉంటున్న సిబ్బందికి చైతన్య అభివందనలు

రైల్వే సిబ్బంది పోరాట జాతీయ సమన్వయ కమిటీ కన్వీనర్ శ్రీ ఎ పి కె. దేవ తన్య నిరంతరిక పిలుపును మన్నించడం అందుకున్నందుకు రైల్వే సిబ్బందికి అభినందించారు

లాలాగూడా వర్క్‌షాప్, ఎన్. టి వర్క్‌షాప్ వర్కర్స్‌లాల్ రైల్ కిలయం డివిజనల్ అఫీసు ఏపీ ఎస్ ఎస్ కార్యాలయం సిబ్బంది అంతా పనిచేసినిసి సమ్మెలో చేరినందుకు "కోటి వెడ్ సిబ్బంది 80 శాతం సమ్మె" చేస్తున్నారని అయన పేర్కొన్నారు

హుబ్లీ విజయవాడ డివిజన్లలోని లోకో షెడ్ వర్క్‌షాపులలో 60శాతం పనివారు సమ్మెలో పాల్గొంటున్నారని అధికారులలో పని చేసే వారిలో 90 శాతం సమ్మె చేస్తున్నారని అయన తెలిపారు

సమ్మెలో సంపూర్ణంగా పాల్గొంటున్నందుకు పని వారిని దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘం అభినందించింది

300 మంది అరెసు

తోటి మొత్తంలో పరిస్థితి పశాంతంగా ఉన్నదని పోలీసు వర్గాలు తెలిపాయి ఈ నెల 2 వ తేదీ నుండి 300 మంది రైల్వే పని వారిని తదితరులను పోలీసు అరెసు చేశారు. అందులో 178 మందిని అంతరంగిక భద్రతా చట్టం కింద అరెసు చేశారు

నిర్మానుష్యంగా ఉన్న కార్యాలయాలు

కొందరు పరికి విలేకరులు బృందం, దక్షిణ మధ్య రైల్వే కేంద్ర కార్యాలయమైన రైల్ నిలయం, పరిసర కార్యాలయాలను పర్యటించగా అవన్నీ నిర్మానుష్యంగా భారీ ఎత్తున పోలీసు కాపలాలో ఉన్నాయి

కాచిగూడా, సికింద్రాబాద్, కాజీపేట్ స్టేషనులో కూడా ఏ విధమైన సందడి లేకుండా ఉన్నాయి.

పలువురు పశులు సికింద్రాబాద్ స్టేషనుకు వచ్చి ట్రెయిన రాకలో అంతరాయం గురించి ఎంక్వైరీ కౌంటర్ వద్ద విచారిస్తున్నారు.

పాట్ ఫారంమీద పోర్టర్లు పనిలేకుండా గడుపుతున్నారు "ఈ గడు రోజులో ఇలాగడుస్తుందో తెలియడంలేదు" అని ఒకరన్నారు.

ఇక సికింద్రాబాద్ స్టేషన్ పద్ద ఆటో, టాక్సీ, ఆటో డ్రైవరు పయాణికులకై ఎదురుచూస్తున్నారు. "ట్రెయిను రద్దు కారణం నడదినా అనిశ్చితమైనందున ప్రయాణికులు ట్రెయిన్లలో పయనించడానికి సంశయిస్తున్నందున, మేముకూడా సమ్మెచేస్తున్నట్టుగానేకున్నది" అని వారిలో ఒకరన్నారు

కేంటీన్, శీతల పానీయాల విక్రయదారుల వ్యాపారం బాగాతగ్గిపోయినట్టు సికింద్రాబాద్ స్టేషన్‌లో కనపడుతున్నది. పోలీసుల వల్ల వారికి కొంత గిరాకి ఏర్పడింది.

సికింద్రాబాద్, విజయవాడ, రాజమండ్రి మొదలైన కేంద్రాలలో నాయకులు అరెస్టులు జరిగినా సమ్మెలో పాల్గొంటున్నందుకు రైల్వే సిబ్బంది పలినందునూ దక్షిణ మధ్య రైల్వే వర్కర్స్ యూనియన్ పరాన కార్యదర్శి శ్రీ కోళ్ళపట్ల సత్యనారాయణ ఒక ప్రకటన చేశారు. సమ్మె విచ్ఛిన్నకుట్రతో, అ పెట్టిన్‌తో ట్రెయిన్లు నడుపుతున్నట్టు రైల్వేఅధికారులు నాటకం ఆడుతున్నా సమ్మె నూటికి నూరుపాళ్ళు విజయవంతమైనదని ఆయన అన్నారు.

దక్షిణ మధ్య రైల్వే సమ్మె పరిస్థితిని గురించి అనేక సమ్మె పిలుపును పనివారు తిరస్కరించారనీ అధికారులు, అద్భుతంగా సమ్మె పిలుపు నందుకొన్నారని నాయకులు చెబుతున్నదే గమనార్హం.

ఇజ్రైల్ నుండి సిరియాకు కిసింజర్ పయనం

జెరుసలేమ్, మే 8 (యు పి ఐ)

గోలాన్‌గుట్టల ప్రాంతంలో సంఘర్షణ నివారణ ప్రతిపాదనలపై ఇజ్రైలీ అభిప్రాయాలను తెలుసుకొని అమెరికా విదేశాంగమంత్రి కిసింజర్ నేడు సిరియాకు వెళ్ళారు. సిరియా అభిప్రాయాలను తెలుసుకొని తాను ఇజ్రైలుకు తిరిగిరాగలనని ఆయన ప్రకటించారు.

ప్రతిపక్షాల వాకౌట్

(1వ పేజీ తరువాయి)

భాయిదా తీర్మానం తర్వాత పద్నాలుగవ మళ్లీ అదే అంశంపై చర్చకు ఆస్కారం లేదని స్పీకర్ శ్రీ జి. యస్. ధిల్లాన్ రూలింగ్ ఇచ్చారు.

ఇదివరకు జరిగిన తర్క శ్రీ జార్జి ఫెర్నాండెజ్, తదితరు రైల్వే నాయకుల అరెస్టుకు సంబంధించినదని ప్రతిపక్ష సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయంతో స్పీకర్ ఏకీభవించలేదు. ఇద్దరు ఇండిపెండెంట్ సభ్యులు తప్ప ప్రతిపక్ష సభ్యులందరూ వాకౌట్ చేశారు "పొండి" అని కాంగ్రెస్ సభ్యులు వారిని హేళన చేశారు. నినాదాలు కూడా చేశారు

వాకౌట్ చేసిన లోక్‌సభ సభ్యులు కొన్ని నిముషాల తర్వాత మళ్ళీ సభలోకి తిరిగి వచ్చారు శ్రీ మధులిమయే నాయకత్వంలో సభా కార్యక్రమానికి అంతరాయం కలిగించడం, పోరాడినట్టారు ఆ సమయంలో వ్యవసాయ మంత్రి శ్రీ హెచ్ ఆర్ గోఖలే రాజ్యాంగం 85 వ సవరణ బిలును పరిచయం చేస్తున్నారు.

రాజ్యసభలో ఉపాధ్యక్షుడు శ్రీ గోడే మురహరి కూడా పదవికి తాను రాజీనామా ఇస్తాడు. రాజ్యసభను కొనసాగించడం లేదని అటూ ప్రభుత్వమే ఈ విషయం మీద ఒక ప్రకటన చేస్తే బాగుంటుందని అన్నారు.

రాజ్యసభలో ఈ అంశాన్ని పశ్నోత్తరాల సమయానంతరం శ్రీ లంకా రామయ్య పస్తావనకు తెచ్చారు సమ్మె పరిస్థితిని చక్కదిద్దడానికి సరైన కార్యక్రమాన్ని సస్పెండ్ చేయాలని ఆయన సూచించారు 30 శాతం మంది రైల్వే పనివారు సమ్మె చేస్తున్నారని పద వేల మంది అరెసు చేసి జైలులో పెట్టారని ఆయన అన్నారు

ఆయన ఘ సభ్యుడు శ్రీ తిరుగడి పద్మనాభన్ ఇక ప్రసంగిస్తూ తేలాలన్నారు శ్రీ నిరోజ్ మోడీ సమ్మె మూలకారణం పరిష్కారం అయినందుకు అత్యంతం పరిస్థితి నిర్మానించినది గనుక ప్రధాని స్వయంగా ప్రకటన చేసి తప్పకుండా తృప్తి కలుగదని అన్నారు

లోక్‌సభలో చర్చను తీర్మానాన్ని ప్రతిపాదించిన వారిలో శ్రీ ఎన్ ఎం లింగన్నగౌడ్, శ్రీ హెచ్ ఎన్ నందా, శ్రీ వాజపేయి శ్రీ త్యోత్మంగయాసు శ్రీ యస్ ఎన్ మిశ్రా శ్రీ ఎం సెజియన్ శ్రీ మధులిమయే శ్రీ సమర్ గుహ శ్రీ పీలూమోడీ ఉన్నారు

సమ్మె పూర్తిగా విజయవంతమైనదని ప్రతిపక్ష సభ్యులు చేసిన ప్రకటనను శ్రీ ఎ పి శర్మ శ్రీ పి ఆర్ దాస్ మున్షి తదితర కాంగ్రెస్ సభ్యులు ఖండించారు.

శ్రీ ఎ పి శర్మ "అనేక దేశాలలో ఎక్కడా సమ్మె రాకపోకలను నిలిపివేయలేకపోయారు" అని అన్నారు

ప్రతిపక్ష సభ్యులు: ఢిల్లీ సేవనిలుపివేశారు మీరే చూచుకోండి అని అన్నారు

వేలాదిమంది రైల్వే ఉద్యోగులను అరెసు చేయడం జరిగినదని కూడా ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు

ఇదేసి డిటి సభ్యుడు శ్రీ పాలక్ అంటూ ప్రభుత్వ నిర్దేయులను అరెసు చేయడం రక్షణ చట్టం పోయిందని అన్నారు రాజ్యసభలో శ్రీ భూపేష్‌గుప్త ప్రభుత్వం ప్రకటన చేయాలని అభిప్రాయపడడం ప్రాధాన్యరహితమైన పనియనని, బారిలా చేయడమే సబబని అన్నారు.

తన సమాధానాన్ని ఇస్తూ సమ్మె మొదటి నూరు పాళ్ళు విజయవంతమయినదని ఆయన అన్నారు ప్రభుత్వం ప్రకటనచేస్తే వారు విజయోత్సవాలు జరుపుకుంటున్నారా తెలుసుకోవచ్చునని అన్నారు.

అవసరమైతే గోధుమ సేకరణవిధానం అమలు

రాజ్యసభలో పలువురి విమర్శపై మంత్రి షిండే ప్రకటన

న్యూఢిల్లీ, మే 8 (పి టి ఐ)

గోధుమ బోర్డు వ్యాపార స్వీకరణ విధానాన్ని తూచుమాగా చేసారని రాజ్యసభలో నేడు పలువురు సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

అవిధానాన్ని ఎప్పటికప్పుడు ప్రభుత్వం పరిశీలిస్తూ ఉంటుందనీ, "అవసరమైనప్పుడు మార్పులు" చేస్తుందనీ ఆ విమర్శను ఎదుర్కొన్న వ్యవసాయ శాఖ సహాయమంత్రి ఎ పి. షిండే చెప్పారు.

మారిన విధాన వలితాన్ని గురించి ఇప్పుడే అంచనా వేయజాలమని ఆయన చెప్పారు మిగులు రాష్ట్రాలలో స్వేచ్ఛా మార్కెట్‌లో గోధుమ ధర పెరిగిన మాట వాస్తవమేనని ఆయన అంగీకరించారు. సేకరణ ధర, బారి ధర హెచ్చించడం దానికి కారణం కావచ్చు. తరుగు రాష్ట్రాలలో మాత్రం గోధుమ ధర తగ్గింది ఆ పాంతాలకు గోధుమ సరఫరా అయేందుకుగాను 'ఆదాయం' గా పర్మిట్లు జారీచేయడానికి పంజాబ్, హర్యానా ముఖ్యమంత్రులు వాగ్దానం చేసినట్టుకూడా ఆయన చెప్పారు

ఆహార దాన్యాల వ్యాపారులకూ, రూపాయలకూ లాభిపోయి దోకు వ్యాపారస్వీకరణ విధానానికి ప్రభుత్వం స్వస్తి చెప్పనందేనే శ్రీ కృష్ణకాంత్ ప్రభుత్వం ఆరోపణను శ్రీ వి డి పూర్తిగా నిరాధారమని "టూ అందించారు.

ఉత్తర ప్రదేశ్ హర్యానా, పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు అభిప్రాయాలను పట్టించుకోకుండా కేంద్రం తనంతట విధానాన్ని నిర్ణయించినదనే డాక్టర్ ఎడ్. ఎ అహ్మద్ ఆరోపణకూడా అయన ఖండించారు ముఖ్యమంత్రులు పాల్గొన్న సమావేశాలలో చర్చలు జరిగినమీదటే 'సమిష్టి'గా ఆ నిర్ణయం గైకొన్నట్టు అయన వివరించారు

పంజాబ్ పట్నా పంజాబ్ మార్కెట్‌కు ఇ.కా గోధుమ దేనినిమాట వాస్తవం కాదా అని మాజీ ముఖ్యమంత్రి గుర్నామ్‌సింగ్ ముసావిరీ, శ్రీ జి ఎన్. ఆనంద్ పశ్నించారు. అది ప్రతిఏడాదీ మారుతూ ఉంటుందనీ, ఇప్పుడే దానిపై ఒక నిర్ణయానికి వచ్చే వీలులేదని మంత్రి చెప్పారు.

మార్కెట్‌లో సరాసరి పరిస్థితి పరిశీలిస్తామనీ అవసరమైన తర్వగ్గ కొనగలననీకూడా ఆయన చెప్పాడు.

"రాష్ట్ర ప్రజల అవసరాల నిమిత్తం పంజాబ్ ప్రభుత్వం స్వతంత్రంగా ఆహార దాన్యాల నిల్వలు ఏర్పాటు చేసుకోవడం అవసరమ"ని మహావీర్ హుడాంచారు. ప్రతి రాష్ట్రమూ ఆదిరంగా నిల్వలు ఏర్పాటు చేసుకుంటే ఇక అఖిల భారత స్థాయిలో ఆహార వ్యవస్థనేది ఏమిటంటుందని మంత్రి అన్నారు. పంజాబ్ అవసరాలకు సరఫరా జరిగేట్లు కేంద్రం చూడగలదని కూడా ఆయన చెప్పారు.

గత సంవత్సరామతవము కొరత ఉన్నదనే భయం దృష్ట్యా గోధుమసేకరణ విధానాన్ని సవరించినట్టు ఆయన చెప్పారు

ప్రభుత్వ విధానాన్ని కొందరు ముఖ్యమంత్రులు మార్చి పన కిలేవని వ్యవసాయ మంత్రి వ్యతిరేక తోక్కం చేసుకొంటూ చెప్పారు.

లోక్‌సభ ఆమోదం

(1వ పేజీ తరువాయి)

లని ప్రభుత్వ పక్షం ప్రయత్నించినప్పటికీ విరసనగా ప్రతిపక్ష సభ్యులందరూ వాకౌట్ చేశారు.

అంతకుపూర్వం రైల్వే సిబ్బంది సమ్మెపట్ల ప్రభుత్వ వైఖరిపై ఆ గహం చెందిన ప్రతిపక్షాల సభ్యులు ఈ బిలు ఆమోదానికి విధాన పరమైన ఆటంకాలను సూచిస్తూ రెండు గంటలసేప

బహిరంగ ప్రకటన

సికింద్రాబాద్, రాజా మొదలియార్ వీధిలో నెం.నం 6-4-96/ఎ; శ్రీలక్ష్మీ శ్రీనివాస కాటన్ మర్చెంట్స్ కంపెనీ 24-3-1974న తేదీనుండి మూసి వేయబడింది మరియు కంపెనీకి గల లాభనష్టాలను సికింద్రాబాద్ నివాసులు, కంపెనీలోని భాగస్వాములైన (1) జనకాపురం తండ్రి పేరు వెంకట్రాయుడు మరియు (2) సాలికెలింగయ్య తండ్రి పేరు బుర్యయ్య ఇద్దరు స్వీకరించి యున్నారు. మిగిలిన భాగస్వాములు నర్వశ్రీ (1) బేతగం రామచుల్లు తండ్రి పేరు రంగయ్య (2) జనకాపురం నివాసులైన తండ్రి పేరు తారాయణ (3) తిప్పరి శ్రీనివాసులు తండ్రి పేరు బ్రహ్మయ్య మరియు సనగరి పండరి తండ్రి పేరు రామయ్యలు (అందరూ సికింద్రాబాద్ నివాసులే) పై కంపెనీ యొక్క కార్యకలాపాలనుండి విరమించుకొన్నారు.

ఎం. సూర్యప్రకాష్ మరియు టి. ఆంజనేయులు
శ్రీలక్ష్మీ శ్రీనివాస కాటన్ మర్చెంట్స్ కంపెనీకి అడ్వొకేట్లు

అర్చక పరీక్షలు
ముఖ్య ప్రకటన

1974 మే 13, 14, 15 తేదీలలో జరుగు ఆంధ్ర పదేశ్ ప్రభుత్వము అర్చక ఎగ్జామినేషన్స్ బోర్డువారిచే జరుపబడు అర్చక, ఆదాయ మహాదాయ పరీక్షలకు హాజరగుటకు, హాల్ టికెట్లు ఆయా పరీక్షా కేంద్రములలో ది 11-5-1974న తేదీనుండి, సదరు కేంద్ర చీఫ్ సూపరింటెండెంటువారినుండి తీసుకొనవచ్చును

1. సింహాచల పరీక్షా కేంద్రమునకు:- చీఫ్ సూపరింటెండెంట్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ వరాహలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం-సింహాచలం
2. తెనాలి పరీక్షా కేంద్రమునకు- చీఫ్ సూపరింటెండెంట్-అసిస్టెంటు కమీషనరు ఎండోమెంట్సు డిపార్టుమెంటు-బాపట్ల
3. శ్రీ కాళహస్తి పరీక్షా కేంద్రమునకు- చీఫ్ సూపరింటెండెంట్- ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ కాళహస్తీశ్వరస్వామి దేవస్థానం శ్రీ కాళహస్తి
4. యాదగిరిగుట్ట పరీక్షా కేంద్రమునకు- చీఫ్ సూపరింటెండెంట్ - ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట.

ఇట్లు
(సం) అనుముల రామనాథశాస్త్రి
కార్యదర్శి
అర్చక ఎగ్జామినేషన్స్ బోర్డు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్
ప్రకటన

సెక్రటరీ, స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్‌వారు 1974 జూన్ మాసంలో దిగువ తెల్పిన ప్రభుత్వ సాంకేతిక పరిషత్తులను విజయనగరము, విజయవాడ, కర్నూలు, హైదరాబాద్ మరియు సికింద్రాబాద్‌లలోగల ప్రభుత్వ సంగీత మరియు నృత్యకళాశాలలో నిర్వహిస్తారు.

I కర్నాటక సంగీతము- ఓకల్ మరియు ఇన్‌స్ట్రుమెంటల్, మృదంగము హిందూస్థానీ సంగీతము- ఓకల్, తబలా, కథక్ నృత్యము, భరత నాట్యము మరియు కూచిపూడి నృత్యములలో ప్రభుత్వ డిప్లొమా పరీక్షలు (లోగడ సంగీత విశారద పరీక్ష అని పిలువబడేది.)

II కర్నాటక సంగీతము- ఓకల్ మరియు ఇన్‌స్ట్రుమెంటల్, మృదంగము హిందూస్థానీ సంగీతము- ఓకల్, తబలా, కథక్ నృత్యము, భరత నాట్యము మరియు కూచిపూడి నృత్యములలో ప్రభుత్వ డిప్లొమా పరీక్షలు (లోగడ సంగీత విశారద పరీక్ష అని పిలువబడేది.)

2. ఆసక్తిగల అభ్యర్థులు నిర్ణీత ఫారంలో దరఖాస్తును ప్రిన్సిపాల్, ప్రభుత్వ సంగీత మరియు నృత్యకళాశాల, విజయనగరము, విజయవాడ, కర్నూలు, హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ లకు 15-5-1974న తేదీలోగా చేరునట్లు పంపాలి. దరఖాస్తు పారాలను ఉచితంగా పై ప్రిన్సిపాల్స్‌నుండి స్వయంగా గాని లేదా 0-25 పైసల స్టాంపు అంటించిన స్వంత చిరునామాగల కవరుతో అభ్యర్థనలను పంపి పొందవచ్చును.
3. సెంటర్లలో థియరీ పరీక్షలు 6-6-1974 ఉదయం 10-00గంటల నుండి నిర్వహించబడును. ప్రాక్టికల్ పరీక్షలకు టైమ్ టేబుల్ ప్రాక్టికల్ పరీక్షల సమయంలో ఆయా ప్రిన్సిపాల్స్‌చే ప్రకటింపబడును.

సం/- పి. హెచ్. ఎస్. బి శర్మ
సెక్రటరీ
స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్, ఆంధ్ర, హైదరాబాద్

DIPR & T: 130/74

ఉపాధ్యాయులకు ప్రవర్తనా నియమావళి ఆవశ్యకత

విద్యాశాఖ డైరెక్టర్ వి. రామచంద్రన్ సూచన

కర్నూలు, మే 8 (పి. టి. ఐ.)

రాష్ట్రంలో వివిధ విద్యా సంస్థలలో అక్షరాస్యులు మంది ఉపాధ్యాయులున్నారని, అధ్యాపక వృత్తిలో ఉన్నవారికి ప్రవర్తన నిబంధనావళిని ఏర్పరచి తీసిన ఆవశ్యకత కలదని విద్యాశాఖ డైరెక్టర్ వి. రామచంద్రన్ మొన్న ఇక్కడ అభిప్రాయపడినారు.

ఇక్కడి అధ్యాపకుల శిక్షణ కళాశాల 22వ వార్షికోత్సవానికి శ్రీ రామచంద్రన్ అధ్యక్షత వహించారు.

ఉపాధ్యాయుల సంఖ్యదినదినం పెరుగుతున్నదని ఈ వృత్తిలో ఉన్న కొందరిపై వివిధ విమర్శలు వస్తున్నాయని అందువల్ల అధ్యాపకులకు ప్రవర్తన నిబంధనావళిని ఏర్పరచి తీసివేయవలసిన ఆవశ్యకత కలదని రామచంద్రన్ సూచించారు.

ఉపాధ్యాయ వృత్తిలో ఉత్తమ సంప్రదాయాలను రూపొందించడానికి ఉపాధ్యాయులు అవసరాలను సమాజం ప్రభుత్వం గుర్తించి అవగాహన చేసుకొనేలా చేయడానికి బార్ కౌన్సిల్, మెడికల్ కౌన్సిల్ పద్ధతిని ఉపాధ్యాయులకు ప్రవర్తనా నిబంధనావళిని రూపొందించడానికి వివిధ ఉపాధ్యాయ సంఘాలు నామినేట్ చేసే ఉపాధ్యాయుల సంయుక్త కార్యాచరణ సమితి పూనుకొనాలని విద్యాశాఖ డైరెక్టర్ కోరారు.

కర్నూలు ప్రభుత్వ కళాశాల ఎదుట

ఎకౌంటెంట్ జనరల్ కార్యాలయము

[మహాలేఖాకరకా కార్యాలయ్]

ఆంధ్ర ప్రదేశ్ హైదరాబాద్-600004

తిరువతెల్పిన ఆడిట్ కార్యాలయములు మరియు బాట్ బ్రాంచీలలో ఎల్. డి. సిలు వస్తువులగుమాస్తాలు / యు డి సిలు ప్రసుతం తీసివేయబడి / సెనో గాపు కార్యాలయాలు ఖాళీగాలు ఖాళీ పోరులనుండి నిర్దిష్ట ప్రకారంలో దరఖాస్తులు కోరబడుతున్నవి

1. ఎకౌంటెంట్ జనరల్ కార్యాలయము ఆంధ్ర ప్రదేశ్ - I, మరియు ఎకౌంటెంట్ జనరల్, ఆంధ్ర ప్రదేశ్ - II హైదరాబాద్.

2 రిజిస్ట్రార్ ఆఫ్ ఆడిట్ అండ్ అకౌంట్స్, పోస్ట్ అండ్ టెలిగ్రాఫ్స్, హైదరాబాద్

3. చీఫ్ ఆడిటర్, సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్.

4 చీఫ్ ఆడిటర్, కర్నూలు లిమిటెడ్ ఎకౌంట్స్, హైదరాబాద్

ఎన్నుకొనబడిన వ్యక్తులు తనివ్యక్తులే ఇచ్చుటకే కార్యాలయములతో సహా పైన తెల్పిన కార్యాలయముల బ్రాంచి కార్యాలయములలో నియామకాన్ని అంగీకరించుటకు సిద్ధపడి వుండాలి.

I ఆడిటరు [షెడ్యూలు కులాలు/షెడ్యూలు జాతులకు మరియు ఎక్స్‌సర్వీస్ మెన్‌కు మాత్రమే రిజర్వు చేయబడినది)

1 కనీస విద్యాయోగ్యతలు:- ఒక యూనివర్సిటీ డిగ్రీ

2 వయోపరిమితి:- 1.8.1974న తేదీ నాటికి 30 సంవత్సరాలు షెడ్యూలు కులాలు మరియు షెడ్యూలు జాతులకు మాత్రమే)

3. జీతం:- రు. 880-10-880ఇబి.

12.500-ఇబి.16.660 మరియు కేంద్ర ప్రభుత్వ రేట్లు పథకం ఆలవెన్సులు కూడు ఒక సంవత్సరం సర్వీసు తదుపరి తీసుకొన ఇదే తన్నర్మెంటరీ పరీక్షలో అర్హులైనవారి

ఎన్నుకొనబడిన అభ్యర్థులు ది గు వ తెల్పినవారిలో బ్రాంచి పరీక్షకు హాజరవ్వాల్సి వుంటుంది.

1. జనరల్ ఇంగ్లీషు (ప్రిసిస్ రైటింగ్ లెటర్ రైటింగ్ మరియు ఇడియమ్స్) పేపర్లు ఉపయోగించుటతోపాటు 2½ గంటలు

2. వాణిజ్య లెక్కలు మరియు జనరల్ నాలెడ్జ్...2½ గంటలు.

బ్రాంచి పరీక్ష హైదరాబాద్‌లో నిర్వహించబడును.

బ్రాంచి పరీక్షలో నెగిన అభ్యర్థులు ఇంటర్వ్యూకు పిలువబడుదురు.

II కర్కులా/డిపిసులు (షెడ్యూలు కులాలకు మాత్రమే రిజర్వు చేయబడినది.)

1. విద్యాయోగ్యతలు:- మెట్రిక్యులేషన్ లేదా సమానమైనది. కిపింగ్ యోగ్యతలు గల వ్యక్తులకు ప్రాముఖ్యం ఇవ్వబడును తెలుగు రాయడంలో నిముషానికి 30 పదాల వేగం కలిగి వుండినట్లు వ్యక్తులు నియోజకులు ఇవ్వబడ్డారు తారు ఆర్థికాలు పేగా నిన్న పొందేవరకూ కర్కులా/డిపిసు స్కేలులో జూనియర్ క్లర్కు, క్వాలిఫైడ్ కాన్సర్వేషన్ వగైరాలకు అర్హులు కారు

2 వయోపరిమితి - 1.8.1974నాటికి 30 సంవత్సరాల వయస్సు కలిగి వుండాలి షెడ్యూలు కులాలకు మాత్రమే 3 జీతపు స్కేలు:- రు 260-3-290 ఇబి-3-326-8-366 ఇబి-8-390-10-400 మరియు కేంద్ర ప్రభుత్వ రేట్లు పథకము ఆలవెన్సులు ఎన్నుకొనబడిన అభ్యర్థుల ఇంటర్వ్యూకు హాజరవ్వాల్సి వుంటుంది.

III స్టెనోగ్రాఫర్లు:

1. కనీస విద్యాయోగ్యతలు:- మెట్రిక్యులేషన్ లేదా పరీక్ష లేదా సమానమైన పరీక్షలో ఉత్తీర్ణత. మరియు షార్టు హేండ్‌లో నిముషానికి 100 పదాలు మరియు టైపురైటింగ్‌లో నిముషానికి 40 పదాల వేగాన్ని కలిగివుండాలి 2 వయోపరిమితి 1.8.74 నాటికి 19 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు వుండాలి. షెడ్యూలు కులాలు/షెడ్యూలు జాతులకు 1.8.74 నాటికి 30 సంవత్సరాలు ఉన్నత వయోపరిమితి పేర్కొనబడిన కొన్ని వర్గాలకు సంబంధించి నిబంధనల ప్రకారం సడలింపు ఇవ్వబడును 3 జీతము:- రు 880-10-880-ఇబి-12 500-ఇబి-16-660 మరియు కేంద్ర ప్రభుత్వం రేట్ పథకం ఆలవెన్సులు పొందు హోదా కలదు నిముషానికి 100 మరియు 120 పదాల వేగంలో యోగ్యతను సంపాదించుకొన్న వారికి స్కేలులో పదుగా ఒకటి మరియు రెండు అడ్వాన్సు ఇంక్రిమెంటు ఇవ్వబడును ఎన్నుకొనబడిన అభ్యర్థులు దిగువ తెల్పిన వాటిలో దస్తూరిలు హాజరవ్వాలి

1 ఇంగ్లీషు గ్రామరు సంక్యుయేషన్ స్పెలింగ్ ప్రిసిస్ రైటింగ్ సింపిల్ డిక్టేషన్ వగైరాలు నియు

2 పాయింట్ హేండ్ మరియు టైపు రైటింగ్

జనరల్

(i) టైపురైటింగ్ ఉత్తర్వులు పంపాలి పెద్దలు కులాలు, షెడ్యూలు జాతులకు మాత్రమే కి జీతపు స్కేలు:- రు 260-3-290 ఇబి-3-326-8-366 ఇబి-8-390-10-400 మరియు కేంద్ర ప్రభుత్వ రేట్లు పథకము ఆలవెన్సులు ఎన్నుకొనబడిన అభ్యర్థుల ఇంటర్వ్యూకు హాజరవ్వాల్సి వుంటుంది.

III స్టెనోగ్రాఫర్లు:

1. కనీస విద్యాయోగ్యతలు:- మెట్రిక్యులేషన్ లేదా సమానమైన పరీక్షలో ఉత్తీర్ణత. మరియు షార్టు హేండ్‌లో నిముషానికి 100 పదాలు మరియు టైపురైటింగ్‌లో నిముషానికి 40 పదాల వేగాన్ని కలిగివుండాలి 2 వయోపరిమితి 1.8.74 నాటికి 19 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు వుండాలి. షెడ్యూలు కులాలు/షెడ్యూలు జాతులకు 1.8.74 నాటికి 30 సంవత్సరాలు ఉన్నత వయోపరిమితి పేర్కొనబడిన కొన్ని వర్గాలకు సంబంధించి నిబంధనల ప్రకారం సడలింపు ఇవ్వబడును 3 జీతము:- రు 880-10-880-ఇబి-12 500-ఇబి-16-660 మరియు కేంద్ర ప్రభుత్వం రేట్ పథకం ఆలవెన్సులు పొందు హోదా కలదు నిముషానికి 100 మరియు 120 పదాల వేగంలో యోగ్యతను సంపాదించుకొన్న వారికి స్కేలులో పదుగా ఒకటి మరియు రెండు అడ్వాన్సు ఇంక్రిమెంటు ఇవ్వబడును ఎన్నుకొనబడిన అభ్యర్థులు దిగువ తెల్పిన వాటిలో దస్తూరిలు హాజరవ్వాలి

1 ఇంగ్లీషు గ్రామరు సంక్యుయేషన్ స్పెలింగ్ ప్రిసిస్ రైటింగ్ సింపిల్ డిక్టేషన్ వగైరాలు నియు

2 పాయింట్ హేండ్ మరియు టైపు రైటింగ్

జనరల్

(ii) టైపురైటింగ్ ఉత్తర్వులు పంపాలి పెద్దలు కులాలు, షెడ్యూలు జాతులకు మాత్రమే కి జీతపు స్కేలు:- రు 260-3-290 ఇబి-3-326-8-366 ఇబి-8-390-10-400 మరియు కేంద్ర ప్రభుత్వ రేట్లు పథకము ఆలవెన్సులు ఎన్నుకొనబడిన అభ్యర్థుల ఇంటర్వ్యూకు హాజరవ్వాల్సి వుంటుంది.

(iii) టైపురైటింగ్ లేదా టైపు రైటింగ్ పెద్దలు కులాలు/షెడ్యూలు జాతులకు అర్హులు కు మాత్రమే కి జీతపు పథకం అనుసరించబడిన టి ఏ చెల్లించబడును

(iv) ఉద్యోగాల లేనున్న వ్యక్తులు ప్రొఫార్మాలలో దరఖాస్తు చేయాలి

(v) ఏ విధమైన కిక్కిసింగ్ అయోగ్యతగా పరిగణించబడును

దరఖాస్తుపారాలను ఎకౌంట్స్ ఆఫీసర్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ కార్యాలయము ఆంధ్ర ప్రదేశ్ - (i) హైదరాబాద్-600004కు స్వయం చిరునామాగల కవరు పంపి (28 సెం మీ × 10 సెం మీ) తపాలా బిళ్ళ అతికించి 24-6-74న తేదీ వరకు ఉదితంగా చేరునట్లు దరఖాస్తులను అభ్యర్థి స్వయం సంతకంతో ఈ కార్యాలయపు పెద్దగా నామాలకు 31-5-74న తేదీలోగానూ మరియు సంబంధించిన డిపార్టుమెంటు ద్వారా దరఖాస్తులను పంపే అభ్యర్థులు 7-6-74న తేదీలోగా అందజేయాలి దరఖాస్తులను కలిగివున్న కవరుపై ఉద్యోగము దరఖాస్తు అని పేర్కొనబడును.

(iii) అర్హతగల కేంద్ర ప్రభుత్వ పెద్దలు కులాలు/షెడ్యూలు జాతులు అభ్యర్థులు కు మాత్రమే సంబంధిత పథకం అనుసరించబడిన టి ఏ చెల్లించబడును

(iv) ఉద్యోగాల లేనున్న వ్యక్తులు ప్రొఫార్మాలలో దరఖాస్తు చేయాలి

(v) ఏ విధమైన కిక్కిసింగ్ అయోగ్యతగా పరిగణించబడును

దరఖాస్తుపారాలను ఎకౌంట్స్ ఆఫీసర్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ కార్యాలయము ఆంధ్ర ప్రదేశ్ - (i) హైదరాబాద్-600004కు స్వయం చిరునామాగల కవరు (28 సెం మీ × 10 సెం మీ) తపాలా బిళ్ళ అతికించి 24-6-74న తేదీ వరకు ఉదితంగా చేరునట్లు దరఖాస్తులను అభ్యర్థి స్వయం సంతకంతో ఈ కార్యాలయపు పెద్దగా నామాలకు 31-5-74న తేదీలోగానూ మరియు సంబంధించిన డిపార్టుమెంటు ద్వారా దరఖాస్తులను పంపే అభ్యర్థులు 7-6-74న తేదీలోగా అందజేయాలి దరఖాస్తులను కలిగివున్న కవరుపై ఉద్యోగము దరఖాస్తు అని పేర్కొనబడును.

(DAVP: 665 (3) 74)

రాజీనామా చేయడానికి 1950లో రెండుసార్లు నెహ్రూ యోచన

సర్దార్ పటేల్ లేఖల చివరి సంపుటిలో వెల్లడి

న్యూఢిల్లీ మే 8 (పి. టి. ఐ)

స్వాతంత్ర్యోద్యమతరం తొలి రోజుల్లో కాంగ్రెస్ అధ్యక్షుడు నెహ్రూ-పటేల్ ద్వంద్వ నాయకత్వం సర్దార్ పటేల్ తన చివరి ఆరు సంవత్సరాలలో తీసుకున్నదిగా గురైంది

శ్రీ దుర్గాదాస్ సంకలనం చేసి నవజీవన్ పబ్లిషింగ్ హౌస్ ప్రచురిస్తున్న సర్దార్ పటేల్ ఉత్తర ప్రత్యుత్తరాల పరిధిలో 1945-50 సంవత్సరాలకు సంబంధించిన చివరి సంపుటిని మొన్న విడుదల చేశారు

విదేశాలు, కార్యక్రమాల గురించి ప్రధాని నెహ్రూ ఉపప్రధాని పటేల్ మధ్య ఉత్తరాలు వచ్చిన తేదీ ప్రకారం 1950 డిసెంబర్ 15న తేదీ సర్దార్ మృతికి కొన్ని రోజుల క్రితం వరకు కొనసాగుతూనే ఉండడమే కాక సంపుటిలోని లేఖల ద్వారా తెలుస్తున్నది.

1950 సంవత్సరంలో అధమా రెండు సందర్భాలలో ప్రధాన మంత్రి పదవికి రాజీనామా చేస్తానని నెహ్రూ అన్నారు. ఎ ఐ సి సి సమావేశంలో బలహీనాలను తొలగించడానికి కూడా ఒక సందర్భంలో నెహ్రూ సన్నద్ధమయ్యారు. అయితే నెహ్రూకు అండగా నిలబడి, ఆయన బరువు బాధ్యతలలో పాలుపంచుకుంటూ దేశానికి సేవ చెయ్యడమే అంతిమంగా తన అభిమతమని పటేల్ స్పష్టంగా చెప్పడం వల్లనే ఇరువురి మధ్య చీలిక తప్పిపోయింది దానికి తగినట్టుగా నెహ్రూ నుండి కూడా అనుస్పందన లేకపోలేదు. ఇతరులు బలవంతంగా అనుకుంటున్న దానికంటే ఎక్కువగానే మనం అడ్డుగా కలిసి పని చేయగలం, ఏది ఏమైనప్పటికీ పరస్పర అవగాహన కొనసాగడం అని నెహ్రూ అన్నారు. కాని ఆలోచనా ధోరణులో ఇదంతా మార్పులు తిన్నమైనవని పెక్కు విషయాలపై ఆ వత్రాసం ఉండక పోవడమే అందువల్ల విధానాలు మాత్రమే కాక పరిపాలన కూడా దెబ్బతింటుందనే అంశాన్ని సైతం నెహ్రూ దాచలేదు

పాకిస్తాన్ గురించి, మత కలహాల సమస్య గురించి పటేల్ వైఖరిలో మార్పు వచ్చినట్లు సంబంధించి నెహ్రూ అనుకూలాలే ఇరువురి మధ్య విధాన పరమైన అంశాలపై అభిప్రాయ భేదాలు అసలు కారణం.

చైనాలో అధికారాన్ని కైవసం చేసుకున్న కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని ఇతర దేశాలన్నంటి ముందుగా భారత దేశం గుర్తించడం పటేల్‌కు ఇష్టంలేదు. దక్షిణ వియత్నామ్‌లో బాస్‌డాయ్ ప్రభుత్వాన్ని గుర్తించడంలో భారత దేశం విముఖతను, ఇజ్రాయిల్ ప్రభుత్వాన్ని గుర్తించడంలో జాప్యాన్ని పటేల్ పార్థించలేదు.

నెహ్రూ అభిమతానికి విరుద్ధంగా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి జరిగిన పోటీలో పురుషోత్తమదాస్ టాండన్‌కు పటేల్ బలపరచడంతో పదవి, ఉప ప్రధాని మధ్య సంబంధాలు పూర్తిగా విచ్ఛిన్నమయ్యే దశకు చేరినవి

1950 సంవత్సరంలో ఇరువురి మధ్య విభేదాలు తలెత్తడం రెండవపర్యాయం గాంధీజీ హత్యానంతరం పైనే నెహ్రూ పటేల్ తమ అభిప్రాయ భేదాలను పర్యవసానాలు దేశకున్నారని వెంకట సంపుటాలలో పేర్కొనడమైనది

ఒకరు పూర్తిస్థాయిలో వ్యవహరించడంలోపంబద్ధులలో ఎవరో ఒకరు ప్రభుత్వం నుండి తప్పుకోవడం తప్పనిసరి అనే పరిస్థితి నెలకొనవచ్చిన సందర్భంలో ఆ విధంగా జరగకుండా నివారించడానికి కూడా ఒక సందర్భంలో నెహ్రూ సన్నద్ధమయ్యారు. అయితే నెహ్రూకు అండగా నిలబడి, ఆయన బరువు బాధ్యతలలో పాలుపంచుకుంటూ దేశానికి సేవ చెయ్యడమే అంతిమంగా తన అభిమతమని పటేల్ స్పష్టంగా చెప్పడం వల్లనే ఇరువురి మధ్య చీలిక తప్పిపోయింది దానికి తగినట్టుగా నెహ్రూ నుండి కూడా అనుస్పందన లేకపోలేదు. ఇతరులు బలవంతంగా అనుకుంటున్న దానికంటే ఎక్కువగానే మనం అడ్డుగా కలిసి పని చేయగలం, ఏది ఏమైనప్పటికీ పరస్పర అవగాహన కొనసాగడం అని నెహ్రూ అన్నారు. కాని ఆలోచనా ధోరణులో ఇదంతా మార్పులు తిన్నమైనవని పెక్కు విషయాలపై ఆ వత్రాసం ఉండక పోవడమే అందువల్ల విధానాలు మాత్రమే కాక పరిపాలన కూడా దెబ్బతింటుందనే అంశాన్ని సైతం నెహ్రూ దాచలేదు

పాకిస్తాన్ గురించి, మత కలహాల సమస్య గురించి పటేల్ వైఖరిలో మార్పు వచ్చినట్లు సంబంధించి నెహ్రూ అనుకూలాలే ఇరువురి మధ్య విధాన పరమైన విషయాలపై అభిప్రాయ భేదాలు అసలు కారణం.

చైనాలో అధికారాన్ని కైవసం చేసుకున్న కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని ఇతర దేశాలన్నంటి ముందుగా భారత దేశం గుర్తించడం పటేల్‌కు ఇష్టంలేదు. దక్షిణ వియత్నామ్‌లో బాస్‌డాయ్ ప్రభుత్వాన్ని గుర్తించడంలో భారత దేశం విముఖతను, ఇజ్రాయిల్ ప్రభుత్వాన్ని గుర్తించడంలో జాప్యాన్ని పటేల్ పార్థించలేదు.

నెహ్రూ అభిమతానికి విరుద్ధంగా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి జరిగిన పోటీలో పురుషోత్తమదాస్ టాండన్‌కు పటేల్ బలపరచడంతో పదవి, ఉప ప్రధాని మధ్య సంబంధాలు పూర్తిగా విచ్ఛిన్నమయ్యే దశకు చేరినవి

1950 సంవత్సరంలో ఇరువురి మధ్య విభేదాలు తలెత్తడం రెండవపర్యాయం గాంధీజీ హత్యానంతరం పైనే నెహ్రూ పటేల్ తమ అభిప్రాయ భేదాలను పర్యవసానాలు దేశకున్నారని వెంకట సంపుటాలలో పేర్కొనడమైనది

ఒకరు పూర్తిస్థాయిలో వ్యవహరించడంలోపంబద్ధులలో ఎవరో ఒకరు ప్రభుత్వం నుండి తప్పుకోవడం తప్పనిసరి అని పరిస్థితి నెలకొనవచ్చిన సందర్భంలో ఆ విధంగా జరగకుండా నివారించడానికి కూడా ఒక సందర్భంలో నెహ్రూ సన్నద్ధమయ్యారు. అయితే నెహ్రూకు అండగా నిలబడి, ఆయన బరువు బాధ్యతలలో పాలుపంచుకుంటూ దేశానికి సేవ చెయ్యడమే అంతిమంగా తన అభిమతమని పటేల్ స్పష్టంగా చెప్పడం వల్లనే ఇరువురి మధ్య చీలిక తప్పిపోయింది దానికి తగినట్టుగా నెహ్రూ నుండి కూడా అనుస్పందన లేకపోలేదు. ఇతరులు బలవంతంగా అనుకుంటున్న దానికంటే ఎక్కువగానే మనం అడ్డుగా కలిసి పని చేయగలం, ఏది ఏమైనప్పటికీ పరస్పర అవగాహన కొనసాగడం అని నెహ్రూ అన్నారు. కాని ఆలోచనా ధోరణులో ఇదంతా మార్పులు తిన్నమైనవని పెక్కు విషయాలపై ఆ వత్రాసం ఉండక పోవడమే అందువల్ల విధానాలు మాత్రమే కాక పరిపాలన కూడా దెబ్బతింటుందనే అంశాన్ని సైతం నెహ్రూ దాచలేదు

పాకిస్తాన్ గురించి, మత కలహాల సమస్య గురించి పటేల్ వైఖరిలో మార్పు వచ్చినట్లు సంబంధించి నెహ్రూ అనుకూలాలే ఇరువురి మధ్య విధాన పరమైన విషయాలపై అభిప్రాయ భేదాలు అసలు కారణం.

చైనాలో అధికారాన్ని కైవసం చేసుకున్న కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని ఇతర దేశాలన్నంటి ముందుగా భారత దేశం గుర్తించడం పటేల్‌కు ఇష్టంలేదు. దక్షిణ వియత్నామ్‌లో బాస్‌డాయ్ ప్రభుత్వాన్ని గుర్తించడంలో భారత దేశం విముఖతను, ఇజ్రాయిల్ ప్రభుత్వాన్ని గుర్తించడంలో జాప్యాన్ని పటేల్ పార్థించలేదు.

నెహ్రూ అభిమతానికి విరుద్ధంగా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి జరిగిన పోటీలో పురుషోత్తమదాస్ టాండన్‌కు పటేల్ బలపరచడంతో పదవి, ఉప ప్రధాని మధ్య సంబంధాలు పూర్తిగా విచ్ఛిన్నమయ్యే దశకు చేరినవి

1950 సంవత్సరంలో అధమా రెండు సందర్భాలలో ప్రధాన మంత్రి పదవికి రాజీనామా చేస్తానని నెహ్రూ అన్నారు. ఎ ఐ సి సి సమావేశంలో బలహీనాలను తొలగ